1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 9 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 17 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 9 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 17 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-



షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 9 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 17 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 9 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 17 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయండి



- సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యం
- అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా
- 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారు

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై బీజేపీ, కాంగ్రెస్ చీఫ్‌లకు ఈసీ నోటీసు



- సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట లోగా వారి వివరణను తమముందు ఫైల్ చేయాలని ఆదేశం
- వేర్వేరుగా ఈసీ లేఖలు రాసింది
- ఉప ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టు ఫిర్యాదు
- ఎన్నికలకు సిద్ధమైన మహారాష్ట్రలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగం గురించి తప్పుడు ఆరోపణలు



## సీఎం చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి

- కార్యక్రమాలను రద్దు చేసుకొని ఢిల్లీ నుంచి వచ్చిన చంద్రబాబు
- పలువురి సంతాపం

హైదరాబాద్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, సినీ నటుడు నారా రోహిత్ తండ్రి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందాడు. రాష్ట్రానికి నిధులు రాబట్టే విషయమై కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు విషయం తెలిసిన వెంటనే ఢిల్లీ నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకున్నారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం శనివారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి మహారాష్ట్రకు బయలుదేరి అక్కడ బీజేపీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి - మిగతా3లో

# దేశ రాజీయాల్లో టీడీపీ కీలక పాత్ర



- దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందుంటుంది
- మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంది
- తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టినా వదిలేస్తారా?
- రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుంది.
- దిల్లీలో నిర్వహించిన హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో సీఎం చ

దిల్లీ

తెలుగుదేశం పార్టీ తొలి నుంచీ దేశ రాజీయాల్లో కీలక పాత్ర పోషించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దిల్లీలో పర్యటించిన చంద్రబాబు శనివారం నిర్వహించిన హిందూస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధి కోసం తెలుగుదేశం ఎప్పుడూ ముందుంటుంది. భాజపాకి వాజ్‌పేయీ పునాదులు వేస్తే.. నరేంద్రమోదీ బలోపేతం చేశారు. మోదీ నేతత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతోంది. రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుంది. నరేంద్రమోదీ మా నాయకుడు. ఆయన నేతత్వంలోనే ముందుకు వెళ్తాం. హరియాణా - మిగతా3లో



## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ రాక ముందే ఆ పని చేయండి

- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి
- కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు
- జీవో నంబర్ 5 ప్రకారం 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అధికారం ఏపీపీఎస్సీకి ఉంది
- ఆ అధికారాన్ని ఉపయోగించి 1:100 రేషియో ప్రకారం అవకాశం ఇవ్వమని గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులు అడగడంలో న్యాయం ఉంది


# అభివృద్ధికి ఓటేయండి



- "గత పదేళ్లుగా నేను ఎన్డీయేతో కలిసి ఉన్నాను
- బాలాసాహెబ్ ఠాక్రే మరణించినప్పుడు నివాళులు అర్పించిన వ్యక్తిని నేను.
- నేను మహారాష్ట్ర వచ్చింది ఓట్లు అడిగేందుకు కాదు: పవన్ కల్యాణ్
- మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు
- ఎన్డీయే అభ్యర్థుల తరపున పవన్ కల్యాణ్ ప్రచారం
- మరాఠా ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్

దేగ్లూరు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ నేడు మహారాష్ట్రలో ఎన్డీయే అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహారాష్ట్రలోని డెగ్లూరులో జరిగిన ఎన్నికల సభలో పవన్ కల్యాణ్ మరాఠీలో ప్రసంగించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. జై భవానీ, జై శివాజీ, జై మహారాష్ట్ర అంటూ ప్రసంగం ప్రారంభించారు. తాను మరాఠీలో ప్రసంగిస్తానని, ఏవైనా తప్పులు ఉంటే క్షమించాలని కోరారు. ఇది ఛత్రపతి శివాజీ పరిపాలించిన భూమి, ఇది ఆయన నడిచిన నేల, ఇంతటి వీరత్వం కలిగిన గడ్డ మహారాష్ట్ర... మరాఠా ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు అంటూ కొనసాగించారు. తాను ఇక్కడికి ఓట్లు అడిగేందుకు రాలేదని, మరాఠా వీరులకు నివాళి అర్పించడానికి వచ్చానని పవన్ తెలిపారు. మరాఠా యోధుల పోరాటాన్ని గుర్తుచేసుకోవడానికి, - మిగతా3లో



## 40 నిమిషాల్లోనే ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో

- స్పేస్‌ఎక్స్ స్టార్‌షిప్‌తో ప్రయాణించే అవకాశం
- సాధ్యం చేసే ప్రయత్నాల్లో మస్క్
- గంటకు 27 వేల కిలోమీటర్ల వేగం..
- ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు స్టార్‌షిప్‌ను వినియోగించాలని మస్క్ వ్యూహాలు

## ఇదేమన్నా స్కామా?

- నా క్లాస్ లో 99 శాతం మంది ఇండియన్లే
- అమెరికన్ స్టూడెంట్ ప్రశ్న
- ఇంతమంది అమెరికాలో చదివేందుకు ఎందుకు వస్తున్నారంటూ ప్రశ్న
- ఓ లోకల్ యూనివర్సిటీలో దాదాపుగా విద్యార్థులంతా విదేశీయులేనని వెల్లడి
- సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్‌లో అమెరికన్ల చర్చ




# అన్ని జిల్లా కేంద్రాల్లో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు

- రాబోయే 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత
- గుంటూరులో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించిన మంత్రి
- త్వరలో ఆన్ లైన్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్

గుంటూరు

ఆంధ్రప్రదేశ్లో గతంలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపేందుకు చంద్రబాబు నాయుడు విశరీష్ చేస్తున్నారనిలి రానున్న అయిదేళ్ల కాలంలో 20 లక్షల మంది ఉద్యోగ, ఉఫాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి డీఎస్సీ నిర్వహణ పూర్తయి, అపాయింట్ మెంట్ ఆర్డర్లతో నూతన ఉపాధ్యాయు - మిగతా3లో





## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..

- అప్పుడే పెళ్లి చేసుకుని వస్తున్న జంట సహా ఏడుగురి మృతి
- ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఘటన
- నిన్న సాయంత్రం ఝార?ండ్‌లో వివాహం
- అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని వరుడి ఇంటికి వాహనంలో పయనం
- పొగమంచు కారణంగా ముందు వెళ్తున్న వాహనం కనిపించకపోవడమే ప్రమాదానికి కారణం
- సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం

# అభివృద్ధికి ఓటేయండి

-మొదటిపేజీ తరువాయి

శివాజీ మహారాజ్ పరిపాలనను, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని గుర్తుచేసుకోవడానికి వచ్చానని వివరించారు. స్వరాజ్యం అర్థం తెలిపిన నేల, అంబేద్కర్ జన్మించిన నేలపై నివాళులు అర్పించేందుకు వచ్చానని పేర్కొన్నారు.
"గత పదేళ్లుగా నేను ఎన్డీయేతో కలిసి ఉన్నాను. బాలాసాహెబ్ ఠాక్రే మరణించినప్పుడు నివాళులు అర్పించిన వ్యక్తిని నేను. శివసేన వ్యవస్థాపకుడు, హిందూ హృదయ సామ్రాట్ బాలా సాహెబ్ ఠాక్రే నుంచి ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదాన్ని నేర్చుకున్నాను. అయితే, ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనను కలవలేకపోయాను. ఏ విషయంపై అయినా అధికారంతో సంబంధం లేకుండా పోరాటం చేయడం ఆయన నుంచి నేర్చుకున్నాను. ఇక, ఎన్డీయే ప్రభుత్వం విషయానికొస్తే... ఎన్డీయే హయాంలో డెగ్లూరులో ఎంతో అభివృద్ధి జరుగుతోంది. ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం, పోలీస్ స్టేషన్, హేమద్వంతి ఆలయ అభివృద్ధి జరుగుతోంది. అభివృద్ధి కొనసాగాలంటే ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజల సహకారం కావాలి. డెగ్లూర్ అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్డీయే సభ్యుడి విజయం ఎంతో అవసరం. మనం సనాతన ధర్మం కోసం నిలబడాల్సిన అవసరం ఉంది. సినిమాల్లో గొడవలు పెట్టుకోవడం, పోరాటాలు చేయడం ఎంతో ఈజీ. కానీ రియల్ లైఫ్ లో ధర్మ పోరాటాలు చేయడం ఎంతో కష్టం. మనం సనాతన ధర్మం కోసం పోరాడాలి, నిలబడాలి. మనం మతాలుగా విడిపోయినా సెక్యులర్ దేశంగా అవతరించాం. సనాతన ధర్మం కోసం పనిచేద్దాం. మనం ధైర్యంగా ఉంటే ఎవరు తల్వార్ పట్టుకుని వచ్చినా మనల్ని ఏమీ చేయలేరు" అని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ ప్రసంగిస్తూ... ఇవాళ డెగ్లూరుకు వచ్చింది పవన్ కల్యాణ్ కాదు... ఆంధీ కల్యాణ్ (తుపాను కల్యాణ్) అని అభివర్ణించారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలిచాక... పవన్ ఢిల్లీ వెళ్లారు. ఆ సమయంలోనే ప్రధాని



మోదీ మొదటిసారిగా పవన్ ను ఆంధీ (తుపాను) అని అభివర్ణించారు. ఇప్పుడు అశోక్ చవాన్ కూడా అదే ప్రస్తావించారు. ఇక, డెగ్లూరు సభలో ఏపీ ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ప్రసంగిస్తూ... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి ప్రధాని మోదీ పార్లమెంటులో కూడా చెప్పారని, పవన్ ఆలోచన ఏపీలో 175 సీట్లలో 164 సీట్లు గెలిచేలా చేసిందని కొనియాడారు.


నాకున్న గౌరవం తెలపడానికి వచ్చా

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా జన సేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేగ్లూరు నుంచి ప్రచారాన్ని శనివారం ఉదయం ప్రారంభించారు. దేగ్లూరులోని హెలిప్యాడ్ దగ్గర బీజేపీ, ఎన్డీయే పక్ష నేతలు ఘన స్వాగతం పలికారు. అక్కడి పోటీ చేస్తున్న జితేశ్ రావ్ సాహెబ్ అంతాపుర్కార్, ఆయన కుటుంబం హారతులిచ్చి సత్కరించారు. దేగ్లూరు లో జరిగిన సభలో పవన్ మాట్లాడుతూ నేను ఇక్కడికి కేవలం ఓట్లు అడగడానికి రాలేదు. ఎందరో మహనీయులు పుట్టిన నేల, ఎందరో సాధువులు నడిచిన నేల, మహానుభావులు ఉన్న నేల మీద గౌరవం తెలపడానికి వచ్చాను. చత్రపతి శివాజీ పుట్టిన నేల.. మన హక్కుల మీద పోరాటం నేర్పిన నేల మీద గౌరవం తెలపడానికి వచ్చాను.. స్వరాజ్యం అనే పదానికి అర్థం తెలిపిన నేలపై నాకున్న గౌరవం తెలపడానికి వచ్చానని అన్నారు. గడచిన పదేళ్లుగా దేశంలో ఎన్డీఏ పాలనను గమనిస్తే ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ కనబడుతుంది. దివ్య రామమందిరంతో అలంకరించిన ఆయోధ్య కనబడుతుంది. ప్రపంచ పటంపై.. తిరంగా రెపరెపలాడుతూ కనబడుతోంది. ఎన్డీఏ పాలనలో దేశ నలూములలను కలిపే రహదారులు కనిపిస్తున్నాయి. పల్లెపల్లెకు విస్తరించిన రోడ్లు కనబడుతోంది. గడచిన పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం 25 కోట్ల మంది భారతీయలను పేదరికం నుంచి విముక్తి చేసింది. 4 కోట్ల రైతులకు పంట బీమా అందించింది. పీఎం కిసాన్ ద్వారా 12 కోట్ల మందికి లబ్ది చేకూరింది. ముద్ర యోజన ద్వారా 30 కోట్ల మంది ఆడబిడ్డలకు చేయూత ఇచ్చింది. గత పదేళ్లలో హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా నితిన్ గడ్కరీ 11 వేల కిలోమీటర్ల రహదారులు నిర్మించారు. మహారాష్ట్రలోని నాగ్ పూర్ నుంచి థానే వరకు 701 కిలోమీటర్ల సమృద్ధి మహామార్గాన్ని నిర్మించారు. ఇది మహారాష్ట్ర నవనిర్మాణంలో కీలక ఘట్టమని అన్నారు. 2028 లోపు మహారాష్ట్రను లక్ష కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే క్రమంలో ఇలాంటి గొప్ప అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. భారత దేశాన్ని ఐదు లక్షల ట్రిలియన్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చుడంలో మహారాష్ట్ర కీలకపాత్ర పోషించబోతోంది. ? హర్ ఘర్ జల్ యోజన కింద 50 శాతం పనులు పూర్తయ్యాయి. డేగ్లూర్ నియోజకవర్గంతో ఇదే వేగంతో అభివృద్ధి కొనసాగాలంటే, మహారాష్ట్రను లక్ష కోట్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలి. మీ కలలన్నీ సాకారం కావాలి అంటే ఎన్డీఏకు డేగ్లూర్ యువత, ఆడబిడ్డలు ప్రజల మద్దతు కావాలని అన్నారు.

# దేశ రాజీయాల్లో టీడీపీ కీలక పాత్ర

-మొదటిపేజీ తరువాయి

సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోదీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతప్తితో పాటు.. ఎన్డీఏ కూటమిపై జనానికి భరోసా కలిగింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వస్తాయని మేం ముందుగానే ఊహించాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లు.. 93 శాతం సీట్లు కూటమికి ప్రజలు ఇచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. జాతీయ స్థాయిలో కూడా భాజపాకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతున్నాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుందిఅని చంద్రబాబు అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడి తల్లి, చెల్లిపైన వారి పార్టీ నాయకులే



అసభ్యకర పోస్టులు పెడుతున్నారన్నారు. ప్రజల కోసం పనిచేసి అక్రమ కేసులకు గురికావడం తనను బాధించిందన్నారు. అక్రమ కేసులు పెట్టి 53 రోజులు వేధించారు.. చేయని తప్పునకు శిక్ష అనుభవించానని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఎక్కడా నిరాశకు గురికాలేదు, ధైర్యం కోల్పోలేదన్నారు. 53 రోజుల జైలు జీవితం.. మరింత పట్టుదల పెరిగేలా చేసిందని, ఆ పట్టుదలను ప్రజలకు సేవ చేయటానికి ఉపయోగిస్తున్నానని చంద్రబాబు చెప్పారు.
సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయి. వ్యక్తిత్వ హననం జరుగుతోంది. మహిళలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారు. మమ్మల్ని మాత్రమే కాదు.. సొంత తల్లి, చెల్లిని కూడా బూతులు తిట్టిస్తున్న వాళ్లని ఏం చేయాలి? ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకూడదు అంటే ఎలా? సోషల్ మీడియాలో మహిళల్ని వేధించే వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ జరగాలి. సామాజిక మాధ్యమాల్లో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అగ్రభాగాన నంబర్ వన్‌గా ఉండాలనేది లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. టెలికాం రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్టు ఇచ్చాను. దాన్ని అమలు చేయడం వల్ల టెలికాం రంగం వద్ధి చెందింది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని తీసుకొస్తున్నాం. దీని ద్వారా ప్రజలకు చేరువగా, సులువుగా మరిన్ని సేవలు అందించేందుకు కషి చేస్తున్నాం. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నది మా లక్ష్యం. ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి. ఏఐ, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు సాధించవచ్చు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చు.

# రాష్ట్రంలో యధేచ్ఛగా ఇసుక, మద్యం ఆదాయం దోపిడి

**సంపద సృష్టించడం అంటే పన్నులు పెంచడమా?: మార్గాని భరత్**

**జీఎస్టీ ఒక శాతం పెంచుకోవడానికి అవకాశం ఇవ్వాలని చంద్రబాబు కోరారన్న భరత్**

**ఐదు నెలల్లో రూ. 57 వేల కోట్ల అప్పులు చేశారని మండిపాటు**

**విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపణ**

**అమరావతి :** ఏపీలో కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు యధేచ్ఛగా ఇసుక, మద్యం ఆదాయానికి గండికొడుతూ జేబులు నింపుకుంటున్నారని వైసీపీ మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ ఆరోపించారు. శనివారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు. కూటమి ఎమ్మెల్యేలు, వారి అనుచరులు ఇసుకను(%ాఖఅ%) అమ్ముకుంటున్నారని విమర్శించారు. లోపాన్ని అధికారులపై వేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు సిండికేట్‌గా ఏర్పడి నేరుగా ఇసుకను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మద్యం దుకాణాల్లో తమకు వాటాలున్నాయని కూటమి ఎమ్మెల్యేలు బహిరంగంగా చెప్పుకుంటున్నారని విమర్శించారు.
గతంలో వైసీపీ పాలనలో ప్రభుత్వానికి ఇసుక, మద్యం నుంచి గణనీయంగా వేలకోట్ల రూపాయలు ఆదాయం వచ్చేదని అన్నారు. ఇప్పుడు వచ్చే ఆదాయం ఎవరు జేబుల్లోకి వెళు తున్నాయని ప్రశ్నించారు. పాఠశాలల పరిస్థితి దారుణంగా



ఉంది, నిత్యవసరాల ధరలు ఆకాశనంటాయని ఆరోపించారు. ఇచ్చిన ఉచిత విద్యుత్ హామీ గురించి దేవుడెరుగు, ఇప్పుడు విద్యుత్ సర్ఛార్జీలు పెంచడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా వైసీపీ కార్యకర్త వర్రా రవీంద్రరెడ్డి నకిలీ ఖాతాలు సృష్టించి పోస్టింగులు పెట్టారని స్వయాన రాష్ట్ర పోలీసులే ప్రకటించిన విషాయాన్ని గుర్తు చేశారు. వైసీపీ ఐదేళ్ల కాలంలో రూ. 14 లక్షల కోట్లు అప్పు చేసిందని దుష్ప్రచారం చేసి, తాజా బడ్జెట్‌లో రూ. 6 లక్షల 46 వేల కోట్లు అప్పు చూపించారని విమర్శించారు. గత ఐదు నెలల కాలంతో చంద్రబాబు ప్రభుత్వం రూ. 57 వేల కోట్ల అప్పులు చేసిందని భరత్ ఆరోపించారు. జగన్ రూ. 14 లక్షల కోట్లు అప్పు చేశారని గతంలో ఆరోపించారని... ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా రూ. 6 లక్షల కోట్ల అప్పులు మాత్రమే ఉన్నాయని తేల్చారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రూ. 11 వేల కోట్ల భారాన్ని ప్రజలపై రుద్దేందుకు చంద్రబాబు ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. నవంబర్ 15 నుంచి యూనిట్ విద్యుత్ కు రూపాయి 58 పైసలు పెంచేందుకు సర్వం సిద్ధం చేశారని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలో ఉంటే ఒకలా... ప్రతిపక్షంలో ఉంటే మరోలా ప్రవర్తిస్తారని విమర్శించారు

## అన్ని జిల్లా కేంద్రాల్లో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు

-మొదటిపేజీ తరువాయి




బాధ్యతల్లో చేరడం ఖాయమని స్పష్టంచేశారు. వచ్చే నెల నుంచి బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్ కోచింగ్ ప్రారంభించను న్నామని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ను గుంటూరు కలెక్టరేట్లో ఉన్న ఎస్ఆర్ శంకరన్ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్యే మహ్మద్ నజీర్, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఏసురత్నంతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్ పై చేశారన్నారు. 16,347 టీచర్ పోస్టుల భర్తీ చేయాలని నిర్ణయించారన్నారు. సీఎం చంద్రబాబు స్ఫూర్తితో తన సంతకం కూడా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ల ఏర్పాటు ఫైల్ సంతకం చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దానిలో భాగంగా గుంటూరు డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రెండు నెలల పాటు ఈ శిక్షణా తరగతుల కొనసాగనున్నాయన్నారు. అభ్యర్థులకు నెలకు రూ.1500 స్టయిఫండ్ తోపాటు రూ. 1000లు పుస్తకాల కొనుగోలుకు అందజేయనున్నామన్నారు. రాబోయే అయిదేళ్లలో 20 లక్షల మంది యువతీ యువకులకు 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా మంత్రి నారా లోకేశ్...రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు దేశ విదేశాల్లో కాళ్లకు బలపం కట్టుకుని తిరుగుతున్నారు. పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు సులభంగా లభిస్తాయన్నారు. చంద్రబాబు, లోకేశ్ స్ఫూర్తితో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల యువకులు ఎక్కువ టీచర్ పోస్టులు సాధించాలన్న ఉద్దేశంతో డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సబ్జెక్టుల వారీగా నిష్ణాతులైన అధ్యాపకులతో కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. బీసీ సంక్షేమ శాఖ అందిస్తున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకుని, బీసీ అభ్యర్థులు ఎక్కువ టీచర్ పోస్టులు సాధించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**త్వరలో ఆన్ లైన్ డీఎస్సీ కోచింగ్ ప్రారంభం**

ఆఫ్ లైన్ లో అవకాశం లభించని వారికోసం ఆన్ లైన్ లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ అందివ్వనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకు ప్రత్యేక వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. తమకు నచ్చిన సమయంలో ఓపెన్ చేసి క్లాసు వినేలా వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఈ వెబ్ సైట్ లో అధ్యాకుల వీడియోలతో పాటు పాత క్వశ్చన్ పేపర్లు, టెస్ట్ పేపర్లుం అందుబాటులో ఉంచనున్నామన్నారు. అర్హులందరికీ ఆన్ లైన్ ద్వారా డీఎస్సీ కోచింగ్ ఇవ్వనున్నామన్నారు.

**డిసెంబర్ నుంచి సివిల్స్ కోచింగ్**

యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ముఖ్యంగా బీసీ బిడ్డలు అత్యున్నత స్థానాల్లో నిలవాలన్నది ఆయన ఉద్దేశమన్నారు. చంద్రబాబు ఆశయం మేరకు డీఎస్సీకి మాత్రమే కాకుండా బీసీ బిడ్డలకు సివిల్స్ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. డిసెంబర్ నుంచి తొలుత 100 మందికి సివిల్స్ కోచింగ్ అందివ్వనున్నామన్నారు. ఇప్పటికే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించామన్నారు. భవిష్యత్తులో నోటిఫికేషన్లతో సంబంధం లేకుండా నిరుద్యోగ యువత అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా శిక్షణ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, ఏపీ గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ రాక ముందే ఆ పని చేయండి

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్–1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికలో 1:100 విధానం అనుసరించాల్సిందే అంటూ ఏపీ సీఎం చంద్రబాబుని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. గ్రూప్ 2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్నే గ్రూప్–1 విషయంలోనూ పాటించాలని షర్మిల కోరారు. ఇదే విషయమై కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని ఆమె వెల్లడించారు. గ్రూప్–1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికపై షర్మిల మరోసారి సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. జీవో నంబర్ 5 ప్రకారం 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అధికారం ఏపీపీఎస్సీకి ఉందని వైఎస్ షర్మిల చెప్పారు. ఆ అధికారాన్ని ఉపయోగించి 1:100 రేషియో ప్రకారం అవకాశం ఇవ్వమని గ్రూప్–1 ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులు అడగడంలో న్యాయం ఉందంటూ ఆమె చంద్రబాబుకు తెలిపారు. 89 పోస్టులకు మీరిచ్చిన 1:50 రేషియో ద్వారా 4,450 మంది మాత్రమే మెయిన్స్‌కి అర్హత పొందారని, 1:100 రేషియో లెక్కన పిలిస్తే మరో 4,450 మందికి అవకాశం దక్కుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అలా ఎంపిక చేయాలని అభ్యర్థులు ఆశ పడుతున్నారని ఆమె చెప్పుకొచ్చారు. గ్రూప్ 2, గ్రూప్ 1 పరీక్షల మధ్య సమయం తక్కువగా ఉండటం, సిలబస్ మధ్య వ్యత్యాసం, కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్‌లోనే పరీక్షలు నిర్వహించడం వంటి కారణాలతో చాలా మంది అభ్యర్థులు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని షర్మిల తెలిపారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గ్రూప్ –1 ఉద్యోగాలు పోతే ఇప్పట్లో ఇక నోటిఫికేషన్ ఉండదని వారంతా ఆందోళనలో ఉన్నారని సీఎం చంద్రబాబు దృష్టికి షర్మిల తీసుకొచ్చారు. ఈ విషయంపై ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ని కలిసి విజ్ఞప్తి చేసినా ప్రభుత్వానికి పట్టింపు లేదంటూ ఆమె మండిపడ్డారు. గ్రూప్–1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల కాకముందే అభ్యర్థుల విజ్ఞప్తిని పరిశీలించి, న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఏపీసీసీ షర్మిల తెలిపారు.

## సీఎం చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి




-మొదటిపేజీ తరువాయి

ఉంది. అయితే తన సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి చెందాడనే విషయం తెలుసుకొని అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకొని ఢిల్లీ నుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకున్నారు. కాగా రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు ఆదివారం నారావారిపల్లెలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

**తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం..**

రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. అదేవిధంగా టీడీపీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సినీ ప్రముఖులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.



## గెలుపోటములు ముఖ్యం కాదు..

క్రీడా స్ఫూర్తితో ఆడాలి

పోలీసు సిబ్బందికి వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2024ను

ప్రారంభించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

5

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అందరి ఆప్తుడు " కందుల "

**మార్కాపురం జిల్లా కోసం**

**ఆమరణ నిరాహారదీక్ష చేసిన ధీరోధాత్తుడు**

**నియోజకవర్గ అభివృద్ధికి పరితపించే నిఖార్సయిన నేత**

**నేడు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు**



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, నవంబర్ 16)**

ఆయన అందరికీ ఆప్తుడు...మార్కాపురం జిల్లా కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసిన ధీరోధాత్తుడు...నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే నిఖార్సయిన నేత....మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి. ఆయన పుట్టిన రోజు నేడు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఆయన మార్కాపురం ఎమ్మెల్యేగా గెలవడంతో ఈ ఏడాది కందుల అభిమానులు, నాయకులు, కార్యకర్తలు రెట్టింపైన ఉత్సాహంతో కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఒక వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బిజీగా ఉన్న కందుల నారాయణరెడ్డి వేడుకలతో నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. గత పుట్టిన రోజులకు భిన్నంగా కార్యకర్తలు ఈ సారి పుట్టిన రోజు వేడుకలు జరుపుతున్నారు.

**అందరికీ ఆప్తుడు....మన కందుల**

టీడీపీ అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా ఏర్పాటు తథ్యమని ఆయన గతంలో తెలిపారు. పశ్చిమ ప్రాంతాన్ని కలుపుతూ మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఉద్యమాన్ని నడిపారు. మార్కాపురం జిల్లా కోసం ఆమరణ నిరాహారదీక్షను సైతం చేపట్టారు. ఆమరణ దీక్ష మూడో రోజున పోలీసులు దీక్షను భగ్నం చేశారు. అనంతరం దేవాలయం అమరావతి, మార్కాపురం జిల్లా సాధన సమితి పేర్లతో పార్టీలకు అతీతంగా సైకిల్ యాత్రకు సిద్ధమయ్యారు. వైసీపీ ప్రభుత్వం మాత్రం సైకిల్ యాత్రను సాగనివ్వకుండా అడ్డుపడింది. పోలీసులు అరెస్టులు కొనసాగించారు. మొత్తంగా మార్కాపురం జిల్లా ఉద్యమాన్ని అఖిలపక్ష పార్టీలన్నీ కలిసి నిర్వహించిన కందుల నారాయణరెడ్డికి మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. (తరువాయి 5లో...)






# అందరి ఆప్తుడు " కందుల "






### వెలిగొండ రెండో సొరంగం కోసం పాదయాత్ర

వెలిగొండ ప్రాజెక్టు రెండో సొరంగం మార్గం కోసం చేపట్టిన పాదయాత్రతో కందుల ప్రత్యేక గుర్తింపు పొందారు. అంతే కాకుండా మార్కాపురం జిల్లా సాధన సమితి పేరుతో మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలని జనంలో నిలిచారు. రాజకీయ పార్టీ ఏదైనా విజయం సాధించాలంటే ఆ పార్టీలో క్యాడర్ ఉత్సాహంగా ఉండాలని నమ్మే వ్యక్తి కందుల... అందుకే ఆయన ఏ కార్యక్రమం చేసినా జనం తండోపతండాలుగా వచ్చే వారు...

### ఎమ్మెల్యేగా గెలుపొందడంతో...

మొదటి నుంచి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే వ్యక్తి కందుల నారాయణరెడ్డి... అయితే ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. గెలిచినప్పటి నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎప్పుడు, ఎక్కడ ఎలాంటి సమస్య ఎదురైనా వారికి అండగా ఉంటూ కందుల కదం తొక్కుతూ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ముఖ్యంగా ఆయన గెలుపుకు నిత్యం జనంలో ఉండడం, మార్కాపురం పట్టణంలో నమస్తే మార్కాపురం పేరుతో ఇంటింటికి తిరగడం, అక్కడి ప్రజలతో మాట్లాడడం జనంలో మాట...మాట కలుపుతూ టీడీపీ విజయం కోసం సహకరించాలని కోరారు. ఆర్థిక బలాఢ్యుడి పై పోటీ చేసి ఘన విజయం సాధించారు... కందుల సత్తా చాటారు...!

### పేదలు ఇబ్బంది పడకూడదు....

మార్కాపురంలో ముఖ్యంగా పేదలు ఎవరూ ఇబ్బందులు పడకూడదంటూ అధికారులను ఆదేశించారు. ఏ సమస్యపై వచ్చినా వెంటనే పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు. దీంతో కందుల నారాయణరెడ్డి పార్టీలకు అతీతంగా జనం మెచ్చిన నేతగా పేరు ప్రఖ్యాతలు సాధిస్తున్నాడు. ఇటీవల వెలిగొండ ప్రాజెక్టును సైతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంపిన దూతగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వచ్చి పరిశీలించి వెళ్ళారు. బడ్జెట్‌లో సైతం రూ.394.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. యుద్ధ ప్రాతిపదికన ముంపు గ్రామాల బాధితులకు నిధులు కేటాయించడంతో పాటు వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా పశ్చిమ ప్రాంత రైతాంగంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెలిగొండ ప్రాజెక్టు విషయంలో తిరిగి ఒక ఆశను కల్పించారు. రైతుల మోముల్లో ఆనందాన్ని చూసారు. అలాగే ఏడాది లోపు మార్కాపురం జిల్లాను సైతం సాధిస్తానన్న నమ్మకం పశ్చిమ ప్రాంత ప్రజల్లో బలంగా కనిపిస్తుంది. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మార్కాపురం నియోజకవర్గాన్ని దేవాలయంగా భావిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇటీవల రూ.15 కోట్ల ఉపాధి హామీ నిధులను సాధించి నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలను పూర్తి చేశారు. పల్లెల్లో పండుగ చేశారు. గడిచిన 30 ఏళ్ళలో ఏ నేత చేయని విధంగా మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం, పొదిలి ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి షణ్ముఖ వెలుగు ప్రతినిధితో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత వరకైనా పోరాడుతానన్నారు. అధికారులు, నాయకులు సహకరించి రానున్న నాలుగున్నరేళ్ళలో మరింత అభివృద్ధిని సాధించేందుకు అందరం కలిసి నడుం వంచి పని చేద్దామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి రైతాంగానికి నీరందించడంతో పాటు మార్కాపురం జిల్లాను సాధించడమే తన చిరకాల కోరిక అని చెప్పారు. ఈ నేపథ్యంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న అందరి ఆప్తుడు మన కందుల భవిష్యత్‌లో మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుని రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిద్దాం...!!

# గెలుపోటములు ముఖ్యం కాదు..









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పాల్గొనే జిల్లా పోలీసు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్- 2024ను జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు మార్చ్ పాస్ట్ నిర్వహించారు. స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచకంగా జిల్లా ఎస్పీ బెలూన్లు ఎగరేశారు. గత స్పోర్ట్స్ మీట్‌లోని వ్యక్తిగత ఛాంపియన్ కాటం శ్రీను (పిసి.973) క్రీడా కాగడాను జిల్లా ఎస్పీకి అందచేయగా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రమంలో ముందుగా పోలీసు క్రీడాకారులును ఎస్పీ పరిచయం చేసుకొని, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వార్షిక పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించడం జరిగిందని, ఈ స్పోర్ట్స్ మీట్‌ను 16,17 తేదీలలో వ్యక్తిగత జట్టు విభాగాల్లో అథ్లెటిక్స్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, క్రికెట్ మొదలైన ఆటలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. క్రీడల సమయంలో ప్రత్యర్థులు అనే మాటకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్పోర్ట్స్ మీట్లో పాల్గొనాలని, పోలీస్ అంటేనే 365 రోజులు మానసిక ఒత్తిడిని అధిగమిస్తూ విధులు నిర్వహించడమని, అటువంటి పోలీస్ సిబ్బందికి క్రీడా పోటీలు మానసిక స్థైర్యాన్ని, ఒత్తిడి దూరమై మానసిక ఉల్లాసం, ఆహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు. పోలీసులుగా మన నియమ నిబంధనలను విధి నిర్వహణలో ఏ విధంగా పాటిస్తామో, అదేవిధంగా క్రీడలలో కూడా ఉన్న నియమావళిని తప్పనిసరిగా ప్రతి క్రీడాకారుడు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ వర్క్ అనేది సమిష్టితత్వంతో కూడుకున్నదని, సిబ్బంది మధ్య పరస్పర సహకారం, సమన్వయం, సమయస్ఫూర్తి ఉంటేనే విజయం వరిస్తుందని,అలాంటి స్ఫూర్తే పోలీస్ విధుల్లో కూడా ప్రతిబింబించడానికి ఈ స్పోర్ట్స్ మీట్ చాలా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఒక వ్యక్తిని మంచి క్రమశిక్షణ కారుడిగా తీర్చిదిద్దేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఫలితమేదైనా స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనే ప్రతి ఒక్కరూ సోదరభావంతో ఆడి క్రీడాస్ఫూర్తిని చాటాలని, వారి యొక్క సామర్థ్యాలను, పటిమను మరో స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించి అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. సిబ్బంది అందరూ ఉత్సాహంగా పోల్గొని ఈ స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతంగా చేయాలని ఎస్పీ కోరారు. ఈ స్పోర్ట్స్ మీట్ జరుపుకోవటానికి అవకాశం కల్పించిన రాష్ట్ర గౌరవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారకా తిరుమలరావుకి, గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠికి జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు లను చక్కగా చేసినందుకు, క్రీడా ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేసినందుకు ఎఆర్ పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు,ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ 18వ తేదీ మహాధర్నా పిలుపుకు ప్రభుత్వం స్పందించి చర్చలకు ఆహ్వానించడం జరిగింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనివార్య కారణాల వలన అందుబాటులో లేకపోవడంతో మంత్రి ఓఎస్‌డి ఆకుల వెంకట రమణ రాష్ట్ర బృందంతో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న 10 రకాల అంశాలపైన ప్రభుత్వానికి నాయకత్వం విన్నవించారు. ప్రభుత్వం తరపున అధికారులు నాయకత్వం చెప్పిన అంశాలపైన సానుకూలంగా స్పందించారు. పెండింగ్ బకాయిలు గడువు కోరారు. 2018-19 విద్యాసంవత్సరం బాకాయిలు కూడా చెల్లిస్తామన్నారు. గత విద్యాసంవత్సరం బకాయిలు విద్యార్థికి నేటరుగా అందించే విధంగా చూస్తామని అన్నారు. విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కళాశాల యాజమాన్యాలకు ఫీజులు వసూలు చేయవద్దని ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే విద్యసంవత్సరం నుండి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చే విధంగా జీఓ నేం 77ను రద్దు చేస్తామని తెలిపారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం, హాస్టళ్ళకు మెస్ ఛార్జీల పెంపుపై సానుకూలంగా ఉన్నామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి ఎకడమిక్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. హనర్స్ డిగ్రీ పైన సమీక్ష జరుపుతామని అందరి అభిప్రాయాలతో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ అంశాలపైన త్వరలో విద్యాశాఖ మంత్రి మాట్లాడిస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ విన్నవించిన అంశాలపైన స్పష్టత రానియెడల తదనంతరం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందనతో 18న జరిగే కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## ప్రజల సమస్యలు పరిశీలించేది పత్రికలు, విలేకరులు

### నెల్లూరు సమాచార శాఖ డిడి సదారావు




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 16)**

సమాజంలో చైతన్యం కలిగించి ప్రజల సమస్యలు పరిశీలించేది పత్రికలు విలేకరులని నెల్లూరు సమాచార శాఖ డిడి సదారావు అన్నారు.జాతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా శనివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కొండాయపాలెంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేయడంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ సదారవు మాట్లాడుతూ మీడియా రంగంలో పలుమార్పులు వచ్చాయని పత్రికలతో పాటు ప్రస్తుతం టీవీ ఛానల్స్ కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. మీడియా లేని సమాజాన్ని ఊహించుకోలేమని విద్యార్థులు, యువత మీడియాపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులకు యువతకు క్రీడాకారులకు సినిమాలకు సంబంధించిన అన్ని రకాల సమాచారం తెలియజేసేదే మీడియా అని ఆయన పేర్కొన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులు పత్రికలు చదివితే వారికి విజ్ఞానంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయి అన్నారు. సివిల్ సర్వీస్ కి వెళ్లే విద్యార్థులు పత్రికలను సంపూర్ణంగా చదివి విజ్ఞానాన్ని పెంచు కొన్నవారే ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ జయప్రకాష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు టి రమేష్ బాబు, సామ్నా ప్రధాన కార్యదర్శి గడ్డం హనోక్, ప్రధానోపాధ్యాయులు యం భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు హరీష్, సోమేశ్వరరావు, కిరణ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలు, నిరుపేదలు నివసించే ప్రాంతాలపై మరింత దృష్టి పెడతా

### డ్రైవర్స్ కాలనీ బిట్ 1, డ్రైవర్స్ కాలనీ బిట్ 2లకు కోటి రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తా





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 16)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్, డ్రైవర్స్ కాలనీ బిట్ 1, బిట్ 2 లలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శనివారం పర్యటించారు. డ్రైవర్స్ కాలనీ బిట్ 1, డ్రైవర్స్ కాలనీ బిట్ 2 లలో అధ్వాన్నపు రోడ్లకు, అధ్వాన్నపు డ్రైన్లకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. వారం రోజుల్లో పేరుకుపోయిన జమ్మును తొలగిస్తామన్నారు. సంపూర్ణంగా రోడ్లు, డ్రైన్లను నిర్మిస్తాం. భవిష్యత్తులో ఇక్కడ మరిన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బూడిద సుప్రజ, క్లస్టర్ ఇంచార్జ్ ఊరందూరు సురేంద్రబాబు, టిడిపి నాయకులు బూడిద పురుషోత్తం యాదవ్, శివా చారి, మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, జహీర్, నరసింహ ముదిరాజ్, కృష్ణారెడ్డి, గౌస్ బాషా, జావిద్, ఖాలేషా, కృష్ణారెడ్డి, మాధవి, అమరేందర్ రెడ్డి,ప్రసాద్,ఏజాస్, జుబేర్, నస్రు, రఫీ, మునాఫ్, ఇలియాజ్, శీనయ్య, రఫీ, సుల్తాన్, శీనయ్య, చంద్ర, సుబ్బరాజు, శంకర్, బాబు, చాంద్ బాషా, ఖాలేషా,సరిత, హరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కనిగిరి సమావేశం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 16)**

కనిగిరి నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు ఆదివారం నిర్వహిస్తున్నట్లు కనిగిరి ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్ భాష, చెరుకూరి నరసింహారావు (బుజ్జి), కార్యనిర్వాహక కార్యదర్శి చింతలపూడి వాసుదేవరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం నందు యూనియన్ సభ్యత్వ నమోదు పాటు జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరుగుతుందని వారు పేర్కొన్నారు. సమావేశానికి ప్రకాశం జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్ వి బ్రహ్మం, పాటు పలువురు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గ స్థాయిలోని వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్టు మిత్రులందరూ తప్పక హాజరు కావాలని వారు కోరారు.

## నేడే మెగా ఉచిత మెడికల్ క్యాంప్

### ట్రస్ట్ చైర్మన్ దేవ సహాయం

### ముఖ్య అతిథిగా కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 16)**

జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏవీఎస్ కార్డియాక్ సెంటర్ ట్రిపుల్ కేన్ చెన్నై వారి సౌజన్యముతో ఈనెల 17 వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి వెలిగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ తాతపూడి. దేవసహాయం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు. ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొంటారని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, నరముల బలహీనత, మెదడు, చర్మ సంబంధిత వ్యాధులు బిపి, షుగర్ కంటి పరీక్షలు మరియు ఇతర వ్యాధులకు అన్ని రకముల పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను ఉచితంగా అందజేస్తారని తెలిపారు. కంటి ఇతర వ్యాధులకు అవసరమగు ఆపరేషన్ లు ఉచితంగా చేస్తారని కావున వెలిగండ్ల మండలం లోని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దేవ సహాయం కోరారు. మరిన్ని వివరాలకు 8778087510 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## ఎస్సీ రిజర్వేషన్ల ఏక సభ్య కమిషన్ నియమించటం పట్ల హర్షం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్‌ను ఏబిసిడి లుగా వర్గీకరించాలని కోరుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియమించడం పట్ల హర్షం ప్రకటిస్తున్నట్లు, రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ శనివారం జరిగిన సమావేశంలో ఆయన తెలియజేశారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ఆధారంగా, 60 రోజుల్లోనే ఏకసభ్య కమిషన్ పూర్తిస్థాయి ఎస్సీల స్థితిగతులను విచారించి, రిపోర్టు అందజేయాలని కమిషన్ తెలియజేయాలని ఈ కమిషన్ ను నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలియజేస్తున్నామని ఆయన తెలియజేశారు. 30 ఏళ్ల మాదిగల సుదీర్ఘ పోరాటం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారానే మాదిగ, మాదిగ ఉప కులాలకు విద్యా ఉద్యోగాలలో న్యాయం జరుగుతుందని, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సంక్షేమ పోరాట సమితి నాయకులు మందా సుధాకర్ మాదిగ, త్యాగరాజు మాదిగ, రాజశేఖర్ మాదిగ, ఏసోబు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు షాపుల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 16)**

మండల కేంద్రమైన ఉలవపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.అంకమ్మ ఉలవపాడు గ్రామంలో గల బంగారపు షాపు యజమానులను స్టేషన్ కు పిలిపించి వారితో షాపుల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సదరు సీసీ కెమెరా లలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా చూసుకోవాలని, అంతేకాక షాపులకు అలారం లాకులు ఏర్పాటు చేసుకోవాలని మరియు షాపుల వద్ద అనుమానిత వ్యక్తులు కనపడితే ముందుగా పోలీస్ స్టేషన్ లో తెలియ చేయవలసిందిగా బంగారు షాపు యజమానులకు పలు సూచనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె అంకమ్మ బంగారు షాప్ యజమానులు పాల్గొన్నారు.

## ఆల్ఫా హై స్కూల్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్ పై కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 16)**

స్థానిక ఆల్ఫా హై స్కూల్ లో కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రోగ్రాం హెడ్ మాస్టర్ ఏడుకొండలు, అడ్మినిస్ట్రేటర్ నజీర్ సార్ ఆధ్వర్యంలో జరిగింది. ట్రైనర్ సాహూజీ పాల్గొని ప్రస్తుత పోటీ





ప్రపంచంలో ఇంగ్లీష్ ప్రాముఖ్యత , ఉద్యోగాలు పొందడానికి మెలుకువలు తెలియచేసారు. జాతీయ విలేకర్ల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన డిబేట్ కంపిటీషన్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు సునీల్, వెంకట్, సుధారాణి పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడా ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

### విజేతలైన క్రీడాకారులకు పథకాలను అందించిన

### విసి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలోని గుర్తింపు పొందిన కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారం కళాశాల ప్రాంగణంలో అంతర కళాశాలలల టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన క్రీడాకారులకు కళాశాల ప్రాంగణంలో సాయింత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి చేతుల మీదుగా పతకాలను లాంఛనంగా అందజేశారు.ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఆటలలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి, తమ కుటుంబ సభ్యులకు, చదువుకున్న కళాశాలకు, ఆటలలో మెళకువలను నేర్పిన శిక్షకులకు,విద్యను అందిస్తున్న యూనివర్శిటీకి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని తెలిపారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో ఉన్న క్రీడాకారులకు యూనివర్శిటీ తరుపున ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులకు చదువు తోబాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడా ఫలాలను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు అన్నారు.శనివారం ఉదయం ఏ.కే.యూ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ కు సంబంధించి జూడో పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ పోటీలను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, ఏ.కే.యూ. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ లతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున క్రీడలలో పావీణ్యాన్ని ప్రదర్శించి పతకాలు సాధించిన క్రీడాకారులకు చదువుకు సంబంధించి 25 శాతం మార్కులను బోనస్ గా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదే సమయంలో ఉత్తమ క్రీడాకారులకు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున స్పోర్ట్స్ స్కాలర్ షిప్పులను కూడా అందించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను బాగా ప్రోత్సహించేందుకు విద్యా, ఉద్యోగ రంగాలలో కోటాను 2 నుంచి 3 శాతానికి పెంపొందించడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నుంచి కూడా క్రీడాకారులకు మంచి ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని, ఇందుకోసం క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడం కోసం కృషి చేస్తున్నట్లు ప్రొఫెసర్ హరిబాబు తెలిపారు. ప్రతి అంశం లోనూ, క్రీడలోనూ గెలుపోటములు సహజమే అయినప్పటికీ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున వివిధ ప్రాంతాలలో, పలు రకాల క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి యూనివర్శిటీకి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని, పతకాలను గెలుచు కునేందుకు శాయశక్తులా కృషి చేయాలని సూచించారు. ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ క్రీడల యందు విద్యార్థులు కూడా ఆసక్తిని కనపరచాలని, అందుకు అనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రులు, కోచ్ లు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని సూచించారు. ఏ.కే.యూ. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి లోనూ మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు. అంతే కాకుండా ఉన్నత స్థాయి చదువుల కోసం కృషి చేస్తున్న విద్యార్థులకు స్పోర్ట్స్ కోటా కింద అడ్మిషన్లు లభిస్తాయని ఆయన అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యం విషయంలో ఎంతగానో ఉపయోగ పడతాయని, దేహ దారుఢ్యం కూడా పెంపొందుతుందని అన్నారు.జూడో అధ్యక్షుడు ఖాజా మాట్లాడుతూ ఆటల పోటీలలో ద్వారా ఐకమత్యం, క్రీడా స్ఫూర్తిని ప్రతి ఒక్కరి లోనూ





ఎంతగానో పెంపొందిస్తాయని అన్నారు.గత రెండున్నర సంవత్సరాల కాలం నాడు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సచివాలయం ఉద్యోగుల నియామకాల్లో జూడో క్రీడాకారులు 50 శాతం మంది ఉద్యోగాలను పొందడం జరిగిందని ఆయన అన్నారు. జూడో క్రీడాకారులకు విద్యా, ఉద్యోగ రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని, క్రీడాకారులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.శనివారం జరిగిన జూడో పోటీలకు ఐ.యూ.టి సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ గంటా సాయి సురేష్,డాక్టర్ బి రమేష్ బాబు తదితరులు వ్యవహరించారు. ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా పోటీలు జరుగగా, జరిగిన వివిధ విభాగాలలో విజేతలైన క్రీడాకారులకు వి.సి.ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి చేతుల మీదుగా పతకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సి.డి.సి.డీన్ ప్రొఫెసర్ జి సోమ శేఖర, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ దేవీ వర ప్రసాద్, వ్యాయామ విద్య విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిలంతా ఐక్యంగా ఉండాలి

### బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసి యోగయ్య యాదవ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

బిసిలంతా ఐక్యంగా ఉండాలని బిజెపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైసి యోగయ్య యాదవ్ కోరారు. శనివారం ఒంగోలులో బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జిల్లాలో ఉన్న వివిధ బీసీ కులసంఘ నాయకులు, ఎన్డీయే కూటమి పార్టీలు బిజెపి, జనసేన, టీడీపీ పార్టీల్లోని బీసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీపీ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 56% ఓబీసీ లేనని అన్నారు. ఇంత సంఖ్యా బలం ఉన్నప్పటికీ రాజకీయాలలో రాణించకపోవటానికి బీసీల్లో అనైక్యత, ఆర్థికంగా బలోపేతంగా లేక పోవటం ఒక కారణమన్నారు. అధిక శాతం బీసీలు అనాదిగా కుల వృత్తులు మీదే ఆధారపడి జీవనం సాగిస్తూ ఉన్నారని తెలిపారు. రాను రాను కులవృత్తులు క్షీణించి కార్పొరేట్ సెక్టార్ ల ప్రాబల్యం పెరిగి పోవటం కారణంగా బీసీలు వ్యవసాయ కూలీలుగా మారి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తి అని అన్నారు. ఆయన ఓబీసీలను దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశ పెట్టటం జరిగిందన్నారు. బీసీలు కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని నరేంద్ర మోడీకి అండగా నిలవాల్సిన భాధ్యత బీసీలమైన మనందరి పైన ఉన్నదని తెలిపారు. టెక్నాలజీ పెరిగిన ఈ ఆధునిక సమాజంలో కూడా బిసి లంటే కేవలం వోట్లేసే యంత్రాలు గానో, రాజకీయ పార్టీలకు జండాకర్రలు మోసే కార్యకర్తల గానో, నాయకులకు జిందాబాద్‌లు కొట్టే అనుచరులు గానో మిగిలి పోకుండా చట్ట సభలలో కి వెళ్లే మార్గాన్ని ఎంచు కొంటేనే బీసీలకు న్యాయం చేయగలరన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మన ప్రకాశం జిల్లాకు అన్ని జిల్లాల కంటే ఎక్కువ నిధులు కేటాయించడం శుభ పరిణామమన్నారు. ప్రభుత్వ అధికారులు నిజమైన పేద వాడికి లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మోసగాళ్ళు, మధ్యవర్తులను ఈడి కార్యాలయం దరిదాపులకు కూడా రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా చెస్తే మాత్రం బిజెపి ఎక్కడికక్కడే నిలదీస్తుంది అని తెలిపారు.



## ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు

### జర్నలిస్టుల రక్షణకు ఒక ప్రత్యేక చట్టం తేవాలి

### యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 16)**

ప్రజాస్వామ్య వ్యవస్థలో నాల్గవ స్థంభంగా ఉన్న పత్రికా స్వేచ్ఛపై రోజుకు రోజుకు పెరుగుతున్న దాడులను నివారించేందుకు జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఏపీయుడబ్లూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యుజే ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఇటీవల గత దశాబ్ద కాలంలో జర్నలిస్టుల పై అక్రమ కేసులు, మీడియాపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని, ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మాయని మచ్చని అన్నారు. ఏ దేశంలోనైనా పత్రిక స్వేచ్ఛ బలంగా ఉంటేనే ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా అంతే పటిష్టంగా ఉంటుందని అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్ లో ఇటివల జరిగిన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జాతీయ కార్యవర్గ సమావేశంలో కూడా జర్నలిస్టుల రక్షణకు సంబంధించి ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులకు అక్రిడేషన్లు అందలేదని, దీంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఎన్డీఏ నూతన కూటమి ప్రభుత్వమైనా ఏటువవంటి ఆంక్షలు లేకుండా జిల్లాలోని జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని, అలాగే నివాస స్థలాలు కూడా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కోవిధ్ సమయంలో విధి నిర్వహణలో మృతి జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని గత ప్రభుత్వం జీవో ఇచ్చిందే తప్ప ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని, కావున ఈ ప్రభుత్వమైనా వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎప్పటినుంచో పెండింగ్లో ఉన్న మజీద్ యా కమిటీ సిఫారసులను అమలు చేయాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్త దినపత్రిక బ్రాంచ్ మేనేజర్,యూనియన్ సీనియర్ నాయకులు మూల అల్లూరి రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. మోహన్ రెడ్డి, మాజీ కార్యదర్శి జిఎల్ నరసింహారావు, ఏపీయుడబ్లూజే జిల్లా కోశాధికారి డి. బాబి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె అన్ను, ప్రెస్ క్లబ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ఎస్ కె.మహబూబ్ సుభాని, సహాయ కార్యదర్శి బి.సురేష్, యూనియన్ నాయకులు టి.నారాయణ రెడ్డి , వేసపోగు రాజు, వై.సుబ్బారావు, మల్లిఖార్జున రావు,ఎస్ కె.కరీం, ఎస్ కె మస్తాన్, సుబ్రమణ్యం, అదినారాయణ, ఎస్ కె షౌకత్, డాక్టర్లు రాంబాబు, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో మాజీ ఎమ్మెల్యే హైడ్రామా స్టార్ట్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 16)**

మాజీ ఎమ్మెల్యే ప్రధమ శిష్యుడు మహేంద్ర లేఔట్‌లో సర్వే నెంబర్ 455లో హైడ్రా స్టార్ట్ చేశారు అధికారులు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అభ్యర్థన మేరకు మున్సిపల్ అధికారులు స్పందించారు. వైసీపీ పాలనలో అన్యాక్రాంతమైన 128 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వెలికి తీయాలని మున్సిపల్ అధికారులను ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. 2019- 24 వైసీపీ పాలనలో ఆక్రమణకు గురైన వరద కాలువలు, పంట కాలువలు గుంట పోరంబోకులు భూములపై మాజీ ఎమ్మెల్యే కోరిక మేరకు మున్సిపల్ అధికారుల కొరడా ఝుళిపించారు.

## బైకు, బొలెరో ఢీ వ్యక్తి దుర్మరణం



**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 16)**



మండలంలోని గుమ్మలంపాడు వద్ద ద్విచక్ర వాహనం బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పొదిలి నుంచి ద్విచక్ర వాహనంపై పామూరు వస్తున్న పోలా రాజా, పోలా వెంకటరమణలు వారి కుమారులు ఇద్దరు ఎదురుగా వస్తున్న బొలెరో వాహనంని ఢీకొనగా సంఘటన స్థలంలోనే పోలా రాజా మృతి చెందడం జరిగింది. అతని భార్య వెంకట రమణకు , ఇద్దరు పిల్లలకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా బాధితులను పామూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేసి ఒంగోలు రిమ్స్ కు బాధితులను తరలించడం జరిగింది. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి 108 సిబ్బంది రావడంతో బాధితులకు ప్రథమ చికిత్స అందించి ఒంగోలు రిమ్స్‌కు తరలించేందుకు అవకాశం కుదిరిందని స్థానికులు తెలిపారు. 108 సిబ్బంది మహేష్, ఎస్.కె హుస్సేన్ భాషాలను గ్రామస్తులు అభినందించారు.

# యశోద అంతిమ యాత్రను అడ్డుకున్న తాలూకా ఎస్ఐ
# మోసగాడు ముత్తయ్యను అరెస్ట్ చెయ్యాలి అని దళిత నాయకుల నినాదాలు

## దళిత నాయకులతో చర్చించి శాంతింప చేసిన తాలూకా సిఐ
## కమ్మపాలెం స్మశానంలో ముగిసిన యశోద అంతిక్రియలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

శనివారం ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద యశోద అంతిమ యాత్ర ప్రారంభంలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. సోమవారం ఎస్పీ కార్యాలయం వద్దా పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్న కర్ణాటక బంజారా యువతి యశోద చికిత్స పొందుతూ శుక్రవారం మరణించింది. శవాన్ని తీసుకెళ్ళటానికి కూడా యశోద తల్లితండ్రులు నిరాకరించారు, తమ కులానికి చెందిన వారు ఇతర కులాలకు చెందిన వారునీ పెళ్లి చేసుకుంటే తాము అంగీకరించ బోమని యశోద బంధువులు తాలూకా పోలీసులకు తెగేసి చెప్పారు. శవాన్ని కూడా తీసుకెళ్ళమని కర్ణాటక వెళ్ళిపోయారు. రెండు సవచ్చరాలుగా రొయ్యలు చెరువుల ఫ్యటరిలో పనిచేస్తూ పరిచయం అయిన యశోధతో ముత్తయ్య చేసిన మోసంతో పోలీసులు చుట్టూ తిరిగింది. న్యాయం జరక్కా పెళ్లి అవి ఇద్దరు పిల్లలు ఉన్న విషయాన్ని తెలపకుండ రెండు నెలల నుంచి మోసం చేసి పారిపోయిన ముత్తయ్య ఆచూకీ కోసం ఈ నెల 11న ఎస్పీ కార్యాలయం గ్రీవెన్స్‌లో అర్జి ఇచ్చి పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని శుక్రవారం ప్రాణాలు విడిచింది. బంధువులు ఎవరు రాకా, పట్టించుకునే వారు లేక యశోద అనాథ శవంగా మారింది. నిన్న తాలూకా యస్ ఐ పావని, ఒంగోలు తసిల్దర్ వాసులు శవ పంచనామా నిర్వహించేరు. శుక్రవారం ఒంగోలు తాలూకా సి ఐ అజయ్ కుమార్ తో దళిత నేత నిలం నాగేంద్ర రావు యశోద శవానికి తాము అతిక్రియలు నిర్వహిస్తామని చెప్పారు. కమ్మపాలెం స్మశానంలో కుంట కూడా తియ్యించారు. శవాన్ని తీసుకెళ్ళతానికి భూలెన్స్ ఖర్చులు కూడా నీలం నాగేంద్రరావు బరించారు. తీరా యశోద అంతిమ యాత్ర ప్రారంభంలో శవాన్ని మీకు ఇవ్వమని మున్సిపాలిటీ వారికి ఇస్తామని తాలూకా యస్ ఐ పావని అడ్డుకున్నారు. యశోద అంతిమ యాత్ర ఫ్లెక్సీ నీ తాగేశారు. మీడియా ప్రతినిధులను ఇంటిలెజెన్సి, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు వారించారు. ఒంగోలు మున్సిపాలిటీ శానిటరీ ఉద్యోగులను పిలిపించారు, యశోద శవం ఉన్న అంబులెన్స్ ను వెన్నకు తిప్పి మరల మచ్యురిలోకి తీసుకెళ్ళారు. అంబులెన్స్ కాకుండా ఆటోలో యశోద శవాన్ని శ్రీనివాస్ హాల్ దగ్గర ఉన్న హిందూ స్మశాన వాటిక కు తీసుకెళ్తము అని యస్ ఐ పావని హడావిడి చేసింది. అంతట దళిత నాయకులు నీలం నాగేంద్ర రావు, మాల మహానాడు దాసరి శివాజీ , న్యాయవాది చేబ్రోలు సృజన్ రాజ్, గిరిజన నాయకుడు గంట సుబ్బారావు మరియు దేవరపల్లి రమణయ్య, కాకుమాను రవి మాదిగ నాయకులు తొత్తూరి ఆనంద్ తదితరులు జోహార్ యశోద మోసగాడు ముత్తయ్యని అరెస్ట్ చెయ్యాలి అని నినాదాలు చేశారు. నలభై రోజులు నుంచి యశోద పోలీసులు చుట్టూ తిరుగుతుంటే ముత్తయ్యను ఎందుకు అరెస్ట్ చెయ్యలేదు అని తాలూకా యస్ఐ పావని, ఇతర పోలీసు అధికారులని నిలదీశారు. హుటాహుటిన అక్కడికి వచ్చిన తాలూకా సిఐ అజయ్ కుమార్‌ను దళిత నేత నీలం నాగేంద్రరావు నక్సలైట్లు శవాలని కూడా ఇలాగే మున్సిపాలిటీ వారికి అప్పజెబతామని అప్పటి డీఎస్పీ మాధవరావు నిర్ణయిస్తే తమ విజ్ఞప్తి మేరకు నక్సలైట్ల శవాలనులను అంత్యక్రియల కోసం మాకు స్వాధీనం చేశారు అని తెలిపారు. అంతట తాలూకా సిఐ అజయ్ కుమార్ యశోద శవాన్ని ఆటోలో కాకుండ కమ్మపాలెం స్మశానంలో ఖననం చేయించారు. యశోద మరణానికి కారణం అయినా ముత్తయ్య అరెస్ట్ కోసం ప్రత్యేక టీమును నియమించామన్నారు. అంతటితో దళిత నాయకులు కమ్మపాలెం స్మశానంలో యశోదను ఖననం చేసి నివాళులు అర్పించారు.

## జొన్నవాడ దేవస్థానంలో ప్రసాదం కొరత
## ఆందోళనకు దిగిన భక్తులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 16)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన జొన్నవాడ కామాక్షి దేవి ఆలయంలో ప్రసాదం దొరకపోవడంతో భక్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్షేత్రానికి ఇటీవల కొత్తగా కార్యనిర్వహణ అధికారి బాధ్యతలు చేపట్టారు. అసలే కార్తీకమాసం, అత్యంత ఎక్కువమంది భక్తులు జొన్నవాడ కామాక్షి ఆలయాన్ని దర్శించడం జరిగింది. దీంతో లడ్డు ప్రసాదం దొరకపోవడంతో భక్తులు నిరసన వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వాహన అధికారికి అవగాహన లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని భక్తులు తమ నిరసన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

## బంగారు బాల్యం బాల పంచాయతీతోనే సాధ్యం
### ఎంపిడిఓ హనుమంతరావు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్ , నవంబర్ 16)

మన కోసం మనం కార్యక్రమం, బాలల హక్కుల వారోత్సవాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరుగుతున్న బంగారు బాలోత్సవాలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన మన కోసం మనం కార్యక్రమాన్ని కనిగిరి మండల అభివృద్ధి అధికారి హనుమంతరావు,సి.డి.పి ఓ సరోజిని పర్యవేక్షిస్తూ కనిగిరి పట్టణంలోని పి ఎం. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. అన్ని పాఠశాలలో చిల్డ్రన్ క్యాబినెట్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ చిల్డ్రన్ క్యాబినెట్స్, అడల్సేంట్ గర్ల్స్ క్లబ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ప్రధానోపాధ్యాయురాలు కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాలికల పాఠశాలలో జరిగిన చిల్డ్రన్ క్యాబినెట్ సమావేశానికి హాజరైనారు.పాఠశాల స్థాయిలో వ్యాసరచన,డిబేటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు వారి హక్కులు,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్య వివాహాల నిషేధం,బాలల అక్రమ రవాణా,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,అత్యవసర ఫోన్ 112,పోలీస్ 100,మహిళా హెల్ప్ లైన్ 181 పై అవగాహన కలిగించారు.ఎం పి డి ఓ, సీడీపీఓ మాట్లాడుతూ బాలల క్యాబినెట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో నాయకత్వం, బాధ్యత మరియు బృందం సామర్థ్యలను అభివృద్ధి చేయడమే లక్ష్యం అని అన్నారు.కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ సుమతి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, గుడ్ హెల్ప్ ప్రతినిధి కరాటే రాజేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి సంక్షేమ కార్యక్రమాలు అమలు
### రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

గిరిజనుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకొని గిరిజనులు ఉన్నత స్థితికి ఎదగాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ఆకాంక్షించారు. శనివారం నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రత్యేక పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా యానాది కుటుంబాలు ఉన్నాయని, వారికి ఇప్పటికీ ఆధార్, రేషన్, ఓటర్ ఐడీ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు లేవని తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న అనేకమైన సంక్షేమ పథకాలకు మూలాధారమైనటువంటి ఇటువంటి కార్డులు లేకపోవడంతో అర్హతలు ఉండి కూడా వారికి సంక్షేమం అందడం లేదన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆధార్ కార్డులు అందించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లాలోని 40 శాతం మంది గిరిజనులకు నరేగా జాబ్ కార్డులు లేవని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, విచారణలో జాప్యం తగదని, ఆయా కేసుల్లో బాధితులకు నష్టపరిహారం సైతం సత్వరమే అందించాలన్నారు. అలాగే ఇటువంటి కేసుల విషయంలో కోర్టులకు హాజరయ్యే బాధితులకు నిబంధనల మేరకు రవాణా ఖర్చులు సైతం చెల్లించాలన్నారు. అదేవిధంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ వేకెన్సీలను సత్వరమే భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఎస్టి నాయకులు పెంచలయ్య, ఎస్సీ నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

# కొండపిలో మహిళా చట్టాలపై విజ్ఞాన సదస్సు





(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 16)

జాతీయ మహిళా కమిషన్ మరియు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా విధాన్ సే సమాధాన్,మహిళ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్న నేపథ్యంలో నేడు కొండపి మండలంలో వెలుగు ఆఫీస్ నందు మండల న్యాయ సేవాధికార సంస్థ కందుకూరు కోర్టు వారి ఆధ్వర్యంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పెరుగు శ్రీనివాస ప్రసాద్ చట్టపరమైన అన్ని విషయాలు పట్ల అవగాహన ఉండాలన్నారు. మండల రెవెన్యూ అధికారి పసుపులేటి మురళి పురుషాధిక్య సమాజం గురించి వివరిస్తూ మహిళలు తమ చుట్టూ తాము గిరిగీచుకొని జీవిస్తున్న జీవితాన్ని విడనాడాలన్నారు. ఎంపీడీవో రామాంజనేయులు మాట్లాడుతూ బాలల దినోత్సవ సందర్భంగా నవంబరు 14 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా జరుపుకుంటున్న బాలల వారోత్సవాలు యొక్క విధి విధానాలను వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చేయాలని ,ప్రతి పిల్లవాడు బడిలో ఉండాలనే నినాదం వినిపించారు.దీనికై ప్రతి ఒక్కరి సహకారం కావాలన్నారు. కందుకూరు కోర్ట్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పి.పణి కుమారి, కె సులోచనలుమహిళలపై ఉన్న పలుచట్టాలను నిశితంగా వివరించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో మహిళలు ఒక వాట్సప్ గ్రూపు క్రియేట్ చేసుకోవాలని, ఒంటరిగా ఉన్నప్పుడు ఏదైనా ఆపద జరిగితే గ్రూపులో సభ్యులందరూ కూడా సమస్యపై పోరాటం చేయాలని చెప్పారు. డిఆర్డిఏ డిపిఓ నరసింహారావు మహిళలపై,పిల్లలపై జరుగుతున్న జరుగుతున్న అఘాత్యాలను సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు, ఏరియా కోఆర్డినేటర్ కత్తి కళ్యాణ్ పురాతన కాలం నుండి మహిళలను చిన్నచూపు చూస్తున్న విధానాన్ని కళ్ళకు కట్టినట్టు చూపించారు. అదేవిధంగా పనిలో పురుషులతో సమానంగా మహిళలకు వేతనం ఇవ్వాలని ఉద్ఘాటించారు. కార్యక్రమానికి ఏ.పి.ఎం. బి.గోపీనాధ్ అధ్యక్షత వహించగా హైకోర్టు జూనియర్ న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు వందన సమర్పణ గావించారు. సభ అనంతరం పర్యావరణ పరిరక్షణకై కందుకూరు కోర్టు వారు సభకు హాజరైన వారికి జ్యూట్ బ్యాగులు, భోజనం సమకూర్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పారా లీగల్ వాలింటర్లు గంగుల హరిబాబు, మస్తాన్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు




## ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు ప్రభుత్వ గృహాలు మంజూరు చేయండి
### మంత్రి డాక్టర్ డోలాకు వినతి పత్రం అందజేసిన తెలుగు యువత నాయకులు



(షణ్ముఖ వెలుగు, విజయవాడ, నవంబర్ 16)

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని కోరుతూ ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన పలువురు తెలుగు యువత నాయకులు శనివారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామిని కలసి వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కేవలం గిరిజనులకు మాత్రమే ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తోందని, ఎన్నో ఏళ్ల నుంచి ఆ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న తమను అనర్హులుగా చెబుతూ గృహాలు మంజూరు చేయడం లేదన్నారు. గిరిజనేతరులకు కూడా ప్రభుత్వ గృహాలు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ ఈ విషయంపై అధికారులతో చర్చించి సాధ్యాసాధ్యానాలు పరిశీలించిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

## సాగునీటి సంఘాల ఎన్నికల శిక్షణ కార్యక్రమం
### ఎమ్మార్వో వి లావణ్య, నోడల్ ఆఫీసర్ మాల్యాద్రి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 16)

మండల కేంద్రమైన ఉలవపాడు వెలుగు కార్యాలయం నందు శనివారం ఎమ్మార్వో వి. లావణ్య ఆధ్వర్యంలో నీటి వినియోగదారుల ఎలక్షన్ గైడెన్స్ గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు ఎలా ఏర్పాటు చేయాలి మరియు పోలింగ్ ఎలా జరపాలి వీటి గురించి వివరించడం జరిగింది. కొంతమంది వీఆర్వోలకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు, సర్వేలకు, ఎలక్షన్ అధికారులకు పోలింగ్ అసిస్టెంట్లకు, నోడల్ ఆఫీసర్ మాలాద్రి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. పిఓ, పిఏ లకు డ్యూటీస్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వి .లావణ్య, నోడల్ ఆఫీసర్ మాల్యాద్రి, వీఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సర్వేర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల ప్రాంతాల ఆకస్మిక తనిఖీ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

ప్రకాశం జిల్లా కలెక్టర్, ఒంగోలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్‌సీఏపీ నిధులతో చేపట్టబోవుచున్న అభివృద్ధి పనుల ప్రాంతాలను ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా, సుమారు 4 కోట్ల రూపాయలతో ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాల్లో ఎన్‌సీఏపీ గైడెన్స్ ప్రకారం అనుసరించి అభివృద్ధి పనులకు ప్రణాళిక తయారు చేయడం జరిగిందని, ఈ పనులలో భాగంగా ఓల్డ్ బైపాస్ రోడ్ నందు డివైడర్ నిర్మించి వాటిలో మొక్కలు నాటే కార్యక్రమం, భాగ్యనగర్ 4 వ లైన్ లో నూతన రోడ్ నిర్మాణ పనులు, కిమ్స్ హాస్పిటల్ దగ్గర గ్రీనరీ అభివృద్ధి పనులు మరియు దిబ్బలరోడ్డు నందు గల దామచర్ల జనార్ధనరావు పార్క్ నందు చేయబోవు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని కమీషనర్ , జిల్లా కలెక్టర్‌కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ తమీమ్ అన్సారీయాతో పాటు ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కే. వెంకటేశ్వర రావు, నగర పాలక సంస్థ ఎంఈ చంద్రయ్య, డీఈఈ పద్మజ, ఇసాయ్య, అనిల్ కుమార్ ,ఏఈలు, ఆర్టీవో, ఇతర నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## 18న కలెక్టరేట్ ఎదుట వాలంటీర్ల ధర్నా

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 16)

ఈ నెల 18న జిల్లా వాలంటీర్ల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్. హుమాయున్ భాష తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. నగరంలోని విఆర్సి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం నుంచి వాలంటీర్లు తమ నిరసన తెలుపుకుంటూ కలెక్టరేట్ వద్దకు చేరుకొని కలెక్టర్కు వినతి పత్రం సమర్పిస్తామన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజీనామా చేసిన వాలంటీర్లను ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవాలని తమ డిమాండ్లతో కలెక్టరేట్ వద్ద కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## కాలువలో పడి ఇద్దరు చిన్నారులు మృతి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 16)

ఉమ్మడి నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం ఏలూరు గ్రామంలోని అల్లిపురం గిరిజన కాలనీలో శనివారం విషాద ఘటన చేసుకుంది. ప్రమాదవశాత్తు సాన కాలువలో పడి అల్లిపురం గిరిజన కాలనీకి చెందిన నాగేంద్రమ్మ (11) చింతాలయ్య (11) అన్న ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అయ్యప్ప భక్తుల కోసం ప్రత్యేక రైళ్లు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 16)

శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు శనివారం తెలిపారు. కాచిగూడ, హైదరాబాద్, మౌలాలి నుంచి కొట్టాయం కొచ్చి కి 26 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఇవి నవంబరు 17 నుండి డిసెంబర్ 17 వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని రైల్వే అధికారులు తెలిపారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 16)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రంథాలయంలో 57వ,జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం రోజున పాఠశాల విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత విశేషాలు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పిల్లలను పంపిన పాఠశాల యాజమాన్యాలకు గ్రంథపాలకుడు డి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ హర్షిణి కళాశాలలో సినీ తారల సందడి

### దేవకీ నందన వాసుదేవ మూవీ టీంకు ఆల్ ద బెస్ట్ చెప్పిన శ్రీ హర్షిణి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

శ్రీ హర్షిణి కళాశాలలో దేవకీ నందన వాసుదేవ మూవీ టీం సందడి చేసింది. మాజీ ఎంపీ గల్లా జయదేవ్ కుమారుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు గల్లా అశోక్ , ఎక్స్ మిస్ ఇండియా మానసా వారణాసి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న దేవకి నందన వాసుదేవా సినిమా ప్రమోషన్లలో భాగంగా మూవీ టీం ఒంగోలులోని శ్రీ హర్షిణి కళాశాలలో సందడి చేసింది. శ్రీ హర్షిణి కళాశాలల చైర్మన్ గోరంట్ల రవికుమార్ పూర్వ విద్యార్థులలో ఒకరు బాలకృష్ణ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తుండగా, మరో విద్యార్థి ఈశ్వర్ దత్ దేవకి నందన వాసుదేవ సినిమాకు గాయకునిగా చేస్తున్నారు. గోరంట్ల రవికుమార్ పూర్వ విద్యార్థులలో ఒకరు నిర్మాతగా మరొకరు సింగర్గా చేస్తూ సినిమా ప్రమోషన్కు శ్రీ హర్షిణి కళాశాలకు రావడంతో కళాశాల యాజమాన్యం సినీ హీరో,హీరోయిన్లతో పాటు నిర్మాత సింగర్లకు ఘన స్వాగతం పలికింది. వేలాదిమంది విద్యార్థుల నడుమ కళాశాలలో దేవకి నందన వాసుదేవ టీం సందడి చేసింది. మూవీ టీం చేసిన సందడి





వాతావరణంతో శ్రీ హర్షిణి విద్యార్థిని విద్యార్థుల కేరింతలతో కళాశాల ప్రాంగణం ఉద్రూతలూగింది. ఈ నెల 22న దేవకి నందన వాసుదేవ సినిమా రిలీజ్ కానున్నట్లు వారు తెలియజేయగా శ్రీ హర్షిణి విద్య సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మూవీ టీంకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. మూవీ ప్రమోషన్ కు వచ్చిన తమకు ఘన స్వాగతం పలికారంటూ మూవీ టీం శ్రీ హర్షిణికు ధన్యవాదాలు తెలిపింది.

# మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయను

### వైసీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

తనపై నమ్మకం ఉంచి ఒంగోలు అసెంబ్లీ నియోజక వర్గ సమన్వయకర్తగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ నూతన సమన్వయకర్తగా నియమించబడిన వైయస్సార్ పార్టీ నాయకులు చుండూరి రవి బాబు అన్నారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒంగోలు నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త చుండూరి రవిబాబును అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థి దశనుండి రాజకీయ్యల్లో ఉన్నానని, ప్రజాసమస్యలపట్ల పూర్తి అవగాహన కలిగిన్న తన కుటుంబాన్ని గుర్తుంచి జడ్పీటీసీ మెంబర్గా నియమించి, అన్ని విధాలుగా తనను ప్రోత్సహించిన మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి అయన కృతజ్ఞత తెలిపారు. పరిపాలన దక్షత కలిగిన జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని, మున్ముందు పార్టీ ఏ పిలుపునిచ్చినా అందరినీ కలుపుకుని కలిసి పని చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లోపార్టీ బలోపేతం చెయ్యడమేకాకుండా సమర్థవంతంగా పనిచేసి ఉద్యమాలు చేస్తామని అన్నారు. తనను ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జి నియమించడం లో సహకరించిన ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రీజియన్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలకు అయన కృతజ్ఞతలు తెలిపారు. కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అటువంటి వాటికీ బెదిరేదిలేదని అన్నారు. మున్ముందు ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామని, పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. మీడియా సమావేశంలో మాజీ %మీరూ% కసుకుర్తి అదేన్న, నగర పార్టీ అధ్యక్షులు కఠారి శంకర్, కొత్తపట్నం జడ్పీటీసీ శారద, కార్పొరేటర్స్ ఇమ్రాన్,ప్రవీణ్,మహిళా నాయకురాలు బడుగు ఇందిర,వెంకటేశ్వరరావు, భూమిరెడ్డి రమణమ్మ, ఉన్నం జనార్దన్, నాగూర్, ఓబుల్ రెడ్డి, మీరవాలి, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 16)

జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించకుని పుల్లలచెరువు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు నేటి సమాజంలో పత్రికా మరియు పాత్రికేయుల పాత్ర పై మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు మొదటి,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మండల పత్రిక, ఎలాక్ట్రానిక్ మీడియా వారు పాల్గొన్నారు.



## జిల్లాలో విద్యుత్‌శాఖ మంత్రి ఓఎస్డీ పర్యటన

### ఆర్డీఎస్ఎస్ పనులపై పురోగతిపై సమీక్ష సమావేశం

### కొత్తపట్నం సబ్ స్టేషన్ పనుల ఆలస్యం పై ట్రాన్స్ కో అధికారులతో చర్చ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శాఖను కొత్తపుంతలు తొక్కిస్తున్నారు. ఒక వైపు ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు బిల్లు ప్రవేశపెడుతూ బిజీబీజీగా ఉన్నా కూడా మరో వైపు క్షేత్ర స్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపిస్తున్నారు. రియల్ టైం లో సమస్యల పరిష్కారానికి నేరుగా మంత్రి గొట్టిపాటి చొరవ తీసుకుని కీలక సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తున్నారు. ఈ క్రమంలోనే కీలక సమస్యల పరిష్కార బాధ్యతలను ఓఎస్డీలుకు అప్పగించారు. దీంతో ఓఎస్డీలు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. ఈ పర్యటనలోనే అధికారులతో సమావేశం అయ్యి పరిష్కార మార్గాలను చూపిస్తున్నారు. ఇటీవల గూడూరు, నాయుడుపేట డివిజన్ ల్లో పర్యటించిన ఓఎస్డీ , ఇతర అధికారులు కేవలం రెండు రోజుల వ్యవధిలోనే సుమారు 180 ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులోకి తెచ్చారు. ఈ క్రమంలోనే నేడు ఒంగోలులో విద్యుత్ శాఖ లోని జిల్లా అధికారులతో సమావేశం పేషీ అధికారులు సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లా పరిధిలో నడుస్తున్న ఆర్డీఎస్ఎస్ వర్క్స్ పై రివ్యూ నిర్వహించారు. వీటితో పాటు ఓవర్ లోడెడ్ 33కేవీ ఫీడర్లు, 11 కేవీ ఫీడర్లు, ఓవర్ లోడెడ్ 33 కేవీ సబ్ స్టేషన్ల మీద, అందుబాటులో ఉన్న మెటీరియల్ మీద కీలకంగా జిల్లా అధికారులతో చర్చించారు. దీనితో పాటు క్షేత్ర స్థాయిలో శాఖలో సిబ్బంది ఖాళీల మీద, పని తీరు మీద అడిగి తెలుసుకున్నారు. మరోవైపు నెమ్మదిగా సాగుతున్న కొత్తపట్నం 132/33 కేవీ పనులు వేగవంతం చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. 24 గంటల విద్యుత్ సరఫరా పై పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా అధికారులకు మంత్రి రోడ్ మ్యాప్ ఇచ్చినట్లు తెలిపిన ఓఎస్డీ, అతి త్వరలోనే నిర్దేశిత లక్ష్యాలను అందుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే శాఖాధికారుల దృష్టికి తీసుకు రావాలని పిలుపునిచ్చారు.

## గుంటూరి వారి వివాహ వేడుకలో పాల్గొన్న వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి, కనిగిరి ఇన్చార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 16)

కనిగిరి మండలం దిరిశవంచ పంచాయితీ సర్పంచ్ గుంటూరి వెంకటేశ్వర్లు లక్ష్మీ నరసమ్మల కుమారుడు గుంటూరి మల్లికార్జునరావు వివాహ వేడుకలో ప్రకాశం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధువుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి,వైసీపీఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్ర రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు కాసుల గురవయ్య వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి,సాయి పబ్లిక్ స్కూల్ ముక్కు వెంకటేశ్వర రెడ్డి, పోష్టన్ సభ్యులు చింతం శీను, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచి గొబ్బిళ్ళ శ్రీను,సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,హనుమంతం పాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాజీ సర్పంచి ప్రసాద్ రెడ్డి, కోలా విలియం, కోలా రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

### ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 16)

ఎర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకుని గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపకం నిర్వహించి, వారితో కలిసి భోజనం చేసి నా ప్రెస్ క్లబ్ అసోసియేషన్ పత్రిక విలేకరులు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాకర్ల కోటయ్య, ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, గౌరవ అధ్యక్షులు వి ప్రకాష్, ఎం వెంకట నాయుడు, కృపాదానం, సిద్ధుల నాసరయ్య, బుర్ర రెడ్డి రాములు , సమీఉల్లా, ప్రెస్ క్లబ్ అసోసియేషన్ మీడియా ఇంచార్జ్ ఉప్పలపాటి రమేష్ పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## నారా రామమూర్తి నాయుడు మృతి ఒంగోలు ఎంపి మాగుంట సంతాపం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు మరణ వార్త తనకు ఎంతో దిగ్భ్రాంతి కలిగించిందని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. నారా రామమూర్తి నాయుడు తెలుగుదేశంపార్టీ తరపున చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఇతర ఎన్నో పదవులు నిర్వహించి చిత్తూరు జిల్లా ప్రజలకు ఎనలేని కృషిచేసి ప్రజా నేతగా మంచి గుర్తింపు పొందారన్నారు. నారా రామమూర్తి నాయుడు తనకు చిరకాల మిత్రులు అని అన్నారు. వారి కుటుంబానికి మా కుటుంబానికి ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. మంచితనానికి-మానవత్వానికి ఆయన నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన లేని లోటు జిల్లాలో తీర్చలేనిదన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## చేతులు శుభ్రంతో....వ్యాధులను దూరం






(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 16)

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డేటాల్ బనేగా స్వస్తి ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ, సార్డ్స్ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ టీ లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు డేటాల్ హ్యాండ్ వాష్, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకరి నుండి మరొకరికి బ్యాక్టీరియా వైరస్ ఏ విధంగా వ్యాపించి అనారోగ్యం కలిగిస్తుంది అనేది డెమో ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చేతులు పరిశుభ్రత పాటించి, పాఠశాల ఆవరణ శుభ్రత ముఖ్యమని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరి చేతులు క్రిములకు నిలయాలుగా మారుతుంటాయనీ,మనం భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో నురగ వచ్చేలా రెండు నిమిషాలు రుద్దాలి. ఉంగరాలు, చేతికి దారాలుంటే అక్కడ ఇంకా ఎక్కువగా శుభ్రం చేయాలి.ప్రతి రెండు వారాలకు ఒకసారి గోళ్లు కత్తిరించుకోవాలి. లేదంటే అవి పెరిగి సందుల్లో మట్టి, మలినాలు చేరతాయి. వాటి ద్వారా హానికర క్రిములు కడుపులోకి చేరితే టైఫాయిడ్, కడుపునొప్పి, విరేచనాలు అయ్యే ప్రమాదముందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధికి చర్యలు ఉపాధి హామీ కింద 30 లక్షల సిసి రోడ్లు నిర్మాణం





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 16)

మండలంలోని బద్వీడు చేర్లోపల్లి గ్రామానికి సిసి రోడ్ల కింద 30 లక్షలు మంజూరయ్యాయి. శనివారం స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ రాణి, ఎంపీడీవో జాన్ సుందరం బద్వీడు చేర్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిసి రోడ్లు, రెండు గోకుల షెడ్లు పరిశీలించారు. సిసి రోడ్లు 30 లక్షల గాను 540 మీటర్ల రోడ్డు, రెండు గోకుల షెడ్లు,4 లక్షల 60వేలు మంజూరు గాగ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఎంపీడీవో జాన్ సుందరం కు ఆదేశాలు జారీ చేశారు.గ్రామ సర్పంచి ఆకుముల శ్రీనివాసరెడ్డి గ్రామంలో ఉన్న, మెయిన్ రోడ్డు బద్వీడు ,పెగలపాడు,వై డి పాడు, రహదారి చిన్నపాటి వర్షానికి ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలు సమస్యలు తమ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామ అభివృద్ధి కొరకు చిన్న, చిన్న పనులు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. మీరు వెంట టి ఏ,రాణీ, మల్లికార్జున,ఫీల్డ్ అసిస్టెంట్లు, సహాయక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 44వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాల మేరకు 44వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని నిర్వహించారు, ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వ నమోదు చేసుకునే విధంగా అక్కడ ప్రజలను చేసి సభ్యత నమోదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు. బొడ్డపాటి. వెంకట్. డివిజన్ అధ్యక్షులు యాదాల రాధకృష్ణ, ఒంగోలు నియోజకవర్గ బిసి సెల్ అధికార ప్రతినిధి సోమాసి శ్రీనివాసరావు, ఒంగోలు టౌన్ ఎస్‌టి సెల్ అధ్యక్షులు కట్టా సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్‌లో పర్యటించిన కమిషనర్ వెంకటేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, రోజు వారి పర్యటన లో భాగంగా ఈ రోజు భాగ్యనగర్ సచివాలయ పరిధిలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా, భాగ్యనగర్ లో గల ఓవర్ హెడ్ రిజర్వాయర్ ని పరిశీలించి, అక్కడా ఆ ప్రాంగణం లో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తీసివేయాలి అని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలానే రిజర్వాయర్ బయట నీరు పోయే విధముగా కాలువ నిర్మాణం చేయాలి అని తెలిపారు. ఆ తరువాత రేజర్వ్యార్ పక్కన గల పార్క్ ని పరిశీలించి దానిలో చిన్న పిల్లలు ఆడుకొనేవిధముగా ప్రణాళికలు రూపొందించాలి అని %రాజు% గారికి సూచించారు. భాగ్యనగర్ 3వ లైన్ లో పార్క్ ని పరిశీలించి అక్కడ వాకర్స్ తో కమీషనర్ మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని వాటిని అన్ని కూడా ప్రాధాన్య క్రమములో పరిష్కారించాలి అని ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఆ తరువాత కమీషనర్ భాగ్యనగర్ ప్రాంతంలో పర్యటించి, అక్కడ కాలువలు పూడికతీత పోవటం గమనించి సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ కి షోకేజ్ నోటీసు ఇవ్వవలిసినిదిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో కమీషనర్ డాక్టర్ కే. వెంకటేశ్వరరావు గారితో పాటు, డివిజన్ కార్పొరేటర్ , డీఈ పద్మజ , ఏఈ రాజశేఖర్ , టీపీవో బాబు రావు ,టీపీఎస్ నారాయణ , ట్యాప్ ఇన్స్పెక్టర్ నరసింహారావు , సానిటరీ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు , నగర పాలక సంస్థ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వరుస బైక్ దొంగతనాలు, గంజాయి అమ్మకాలు చేస్తున్న ముగ్గురు అరెస్టు







### 33 మోటారు సైకిళ్ళు, 4 కిలోల గంజాయి స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

33 మోటార్ సైకిళ్లు, 4 కేజీల గంజాయిను ప్రకాశం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.26 లక్షలు ఉంటుందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. ఈ కేసుల్లో కుంచాల శివప్రసాద్, ఉప్పు శ్రీకాంత్, సహౌద్దీన్ ను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి 4 కిలోల గంజాయి, 33 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన 15 మోటారు బైకులు, బాపట్ల జిల్లాకు చెందిన ఒకటి, పల్నాడు జిల్లాకు చెందిన ఒకటి, నెల్లూరు జిల్లాకు చెందిన 16 బైకులను స్వాధీనం చేసుకున్నారన్నారు. వాటి విలువ రూ.26 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. తన ఆదేశాలతో ఒంగోలు పట్టణంలో మోటార్ సైకిళ్ళను దొంగతనం చేస్తున్న వారి పై పోలీసులు నిఘా ఉంచి ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఒంగోలు 1వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ నాగరాజు, సిబ్బందితో కలిసి నగరంలోని సిఎస్ఆర్ శర్మ కాలేజీ జంక్షన్ దగ్గర ఈ ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందన్నారు. వారి వద్ద 4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని పూర్తి స్థాయిలో విచారించగా వారు 33 మోటార్ సైకిల్ లు దొంగతనం చేసినట్లు మధ్యవర్తుల సమక్షంలో అంగీకరించారన్నారు. ద్విచక్రవాహనాల దొంగతనం కేసులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎలాగైనా ఛేదించాలనే పట్టుదలతో కృషి చేసిన ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సిఐ వై నాగరాజు, ఏఎస్ఐ కె సురేష్, షేక్ నాయబ్ రసూల్, హెచ్‌సీఎం సాయి, హెచ్‌సీ జి విజయ కుమార్, కానిస్టేబులు ఎం అనిల్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంస ప్రతాలను, రివార్డులను ప్రకటించారు.

## సచివాలయ ఉద్యోగి ముండ్ల సుధీర్ (చంటి) ఆకస్మిక మృతి బాధాకరం

### ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 16)

మండలంలోని నర్సాయపాలెం సచివాలయ ఉద్యోగి ముండ్ల సుధీర్ (చంటి) ఆకస్మిక మృతి విషయం తెలుసుకొని వారి భౌతికకాయానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, సీనియర్ నాయకులు వేగినాటి శ్రీను, కాకర్ల కోటయ్య, యర్రగొండపాలెం పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), జిల్లా తెలుగుయువత నాయకులు షేక్ వలి, మందా భాస్కర్, చేదురి కిషోర్, జడ్డా రవి, తదితరులు పాల్గొన్నారు.





## డ్రైనేజ్ వ్యవస్థ పై దృష్టి - ఈవో అరవిందరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 16)

డ్రైనేజీ వ్యవస్థ పై ఈఓ అరవింద రెడ్డి పామూరు పట్టణంలో పురవీధులు అన్ని తిరుగుతూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ వెంటనే జెసిబి సహాయంతో సమస్యకు పరిష్కారం చూపిస్తున్న ఈవో అరవింద్ రెడ్డి ఇటీవల ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండటంతో పట్టణంలోని అక్కడక్కడ డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తంగా ఉండటంతో స్వయంగా పర్యటించి సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు పామూరు పట్టణ ప్రజల మనల్ని పొందుతున్న ఈవో అరవింద్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోల్ల నరసింహ ఇర్రి కోటిరెడ్డి పంచాయతీ సిబ్బందియాటరాఘవులు కృష్ణవేణి నవీన్, తదితరులు పాల్గొన్నారు.





## పంచాయితీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 16)

స్వర్గీయ కురంగి గాలయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కురంగి నరసింహారావు, మనవడు కురంగి క్రాంతి కలిసి శనివారం కంభం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులకు, శానిటైజర్, దుప్పట్లు పంపిణీ చేశారు. స్వర్గీయ కురంగి గాలయ్య కుమారుడు కురంగి నరసింహారావు మాట్లాడుతూ మా నాన్న 1955వ సంవత్సరం నుండి 1959వరకు కంభం పంచాయతీ ఉపసర్పంచ్ గా పనిచేసారాని ఆయన జ్ఞాపకార్థంగా పంచాయతీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ స్వర్గీయ గాలయ్య జ్ఞాపకార్థంగా జరిగిందన్నారు. పెద్దల సేవలు మాలాంటి వాళ్ళకి ఎంతో స్ఫూర్తిని ఇస్తాయని తెలియజేసారు. అనంతరం కురంగి నరసింహారావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంభం పంచాయతీ సిబ్బంది, కార్మికులు, శానిటైజర్ కార్మికులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దారపనేని



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 16)

పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో శనివారం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మొదటి అన్నదాన కార్యక్రమాన్ని పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య ధర్మపత్ని విజయ లక్ష్మి దంపతుల సహకారంతో ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ప్రతి సంవత్సరము కార్తీక మాసం నవంబర్ 16 నుండి జనవరి 16 వరకు ఉచిత శాశ్వత అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకట రాజా, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య లు నిర్వహిస్తున్నారు. ఈ శాశ్వత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విరాళాల సేకరణలో సహాయ సహకారాలు అందించిన కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఎంతైనా అభినందనీయులని దేవస్థాన చైర్మన్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి, ఓగూరి నరసింహారావు, వాయినేని వైట్ మాల్యాద్రి, రాచూరి సురేష్, కంబాల రోశయ్య స్వామి, అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

### యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 16)

యర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు ఎరిక్షన్ బాబు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి సభ్యత్వాన్ని నమోదు చేసుకునేలా చూడాలని, సభ్యత్వం వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త విధిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజవర్గ పరిశీలికుడు వేములకొండ శ్రీనివాస్ ,మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య ,పయ్యావుల ప్రసాద్ ,మల్లికార్జున్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రునాయక్ , తోట మహేష్ నాయుడు, శనగ నారాయణరెడ్డి ,బట్టు సుధాకర్ రెడ్డి ,జడ్డ రవి ,నియోజకవర్గ క్లస్టర్ యూనిట్ బూత్‌ఇంచార్జ్‌లు ,మండలపార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.